# రూ.కోట్లతో గ్రామాల అభివృద్ధి

- ప్రతిపక్షాల మాటలు నమ్మొద్దు
- రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు
- బీఆర్‌ఎస్‌లో 30 మంది చేరిక



మంత్రి ఎర్రబెల్లి సమక్షంలో పార్టీలో చేరుతున్న కొలన్‌పల్లి యువకులు

రాయపర్తి, అక్టోబర్ 1 : మండలంలోని గ్రామాలను రూ.కోట్లు ఖర్చు పెట్టి అభివృద్ధి చేసినట్లు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖామాత్యులు ఎర్రబెల్లి దయాకర్‌రావు తెలిపారు. ప్రతిపక్ష పార్టీల మాటలను ప్రజలు నమ్మవద్దన్నారు. హనుమకొండలోని ఆర్‌అండ్‌బీ గెస్ట్ హౌస్‌లో మండలంలోని సన్నూరు గ్రామానికి చెందిన 30 మంది పలు పార్టీల కార్యకర్తలు, యువకులు ఆదివారం మంత్రి ఎర్రబెల్లి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి మంత్రి గులాబీ కండువాలు కప్పి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ సన్నూరు గ్రామంలో వెలసిన శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని గతంలో ఏ పాలకుడూ, ప్రభుత్వాలు పట్టించుకోలేదన్నారు. ఆలయానికి సుమారు 650 ఎకరాల మాన్యం భూములున్నప్పటికీ ప్రభుత్వాలు పట్టించుకోకపోవడంతో అభివృద్ధికి ఆమడదూరంలోనే నిలిచిపోయిందన్నారు. సన్నూరు గ్రామం అంటేనే రాయపర్తి మండలంలో ఓ మారుమూల ప్రాంతంగా మారిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఉమ్మడి సన్నూరు గ్రామాన్ని సన్నూరు, వేంకటేశ్వరపల్లి, జయరాంతండ(ఎస్), బాలునాయక్ తండా గ్రామ పంచాయతీలుగా మార్చడంతో గ్రామాలాభివృద్ధి వేగవంతంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. గ్రామంలోని సకల వర్గాల సంక్షేమానికి తాను పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. సమస్యలులేని గ్రామాలుగా తీర్చిదిద్దుతున్న బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి ప్రజలు భవిష్యత్‌లో అండగా నిలువాలని కోరారు. పార్టీలో చేరిన వారిలో సన్నూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు చినపాక రవి, చారేశ్, సురేశ్‌కుమార్, శ్రీకాంత్, అనిల్‌కుమార్, దయాకర్, మణి, విజయ్‌కుమార్, ప్రవీణ్, మధు, చెరిపల్లి వెంకన్న, దర్గయ్య, శ్రీకాంత్ ఉన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ నలమాస సారయ్య, పార్టీ గ్రామ అధ్యక్షుడు పోతుల కొమురుమల్లు, సురేశ్, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

**బీఆర్‌ఎస్‌లో చేరిన కొలన్‌పల్లి నాయకులు**

మండలంలోని కొలన్‌పల్లి గ్రామానికి చెందిన పలు పార్టీల నాయకులు గ్రామ బీఆర్‌ఎస్ ముఖ్య నాయకులు తిరుమల మాడభూషణ రంగాచార్యులు, పీఏసీఎస్ వైస్ చైర్మన్ చిట్యాల వెంకటేశ్వర్లు, గ్రామ అధ్యక్షుడు వంగాల నర్సయ్య, సీనియర్ నాయకులు తోట నర్సింగం సారథ్యంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన పనికర నాగరాజు, మిట్టపల్లి శ్రీను, భాస్కర్, కొమురయ్య, నాగండ్ల మహేందర్, చిట్యాల సురేశ్, సత్తూరి వెంకన్న, మిట్టపల్లి రాజు, గజ్జి అనిల్, కాడబోయిన రాజు, బెల్లి సాంబరాజు, గోనెల ప్రశాంత్, కాడబోయిన వేణు, పణికర రాకేశ్, నాగండ్ల హరీశ్, మిట్టపల్లి నాగరాజు, బల్ల శ్రీనివాస్, బీసుబోయిన శేఖర్‌కు మంత్రి ఎర్రబెల్లి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మునావత్ నర్సింహనాయక్, సీనియర్ నాయకులు మాచర్ల సామనారాయణ, గజ్జి శ్రీనివాస్, తోట యోగానందం పాల్గొన్నారు.

## రామన్న పర్యటనపై సన్నాహక సమావేశం

### మంత్రి కేటీఆర్ పర్యటనకు విస్తృత ఏర్పాట్లు చేయాలి

### రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

వరంగల్, అక్టోబర్ 1 : రాష్ట్ర పురపాలక, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ ఈ నెల 6న నగర పర్యటనకు వస్తున్న నేపథ్యంలో విస్తృత ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అధికారులను ఆదేశించారు. ఆదివారం క్యాంపు కార్యాలయంలో చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్, తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, మేయర్ గుండు సుధారాణితో కలిసి ఆయన కేటీఆర్ పర్యటనపై ప్రభుత్వ శాఖల అధికారులతో ఆదివారం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ ఈ నెల 6న మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా వరంగల్ పశ్చిమ, తూర్పు నియోజకవర్గాల పరిధిలో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు ఉంటాయన్నారు. వాటికి సంబంధించిన శాఖల అధికారులు ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. వరంగల్ పశ్చిమ నియోజవర్గంలో మంత్రి కేటీఆర్ ఉదయం పర్యటిస్తారని, అనంతరం తూర్పు నియోజకవర్గంలో అభివృద్ధి పనులను ప్రారంభిస్తారని తెలిపారు. అలాగే, ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారులతో భారీ స్థాయిలో నిర్వహించే సంక్షేమ సభలో మంత్రి కేటీఆర్ పాల్గొంటారని చెప్పారు. ఈ సంక్షేమ సభకు సంబంధించిన ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని అధికారులను ఆదేశించారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలన్నారు. రెండు నియోజకవర్గాల పరిధిలో మంత్రి కేటీఆర్ పర్యటనకు సంబంధించిన షెడ్యూల్ త్వరలో వస్తుందన్నారు. సమస్యలు తలెత్తకుండా పోలీసులు బారీ బందోబస్తు చేపట్టాలన్నారు. సమావేశంలో జడ్పీ చైర్మన్ సుధీర్‌కుమార్, కుడా చైర్మన్ సుందర్‌రాజ్ యాదవ్, కలెక్టర్లు సిక్తా పట్నాయక్, ప్రావీణ్య, గ్రేటర్ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా, అదనపు కలెక్టర్ మహేందర్‌జీ, డీసీపీ బారీ, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాస్ కుమార్, కుడా ప్లానింగ్ అధికారి అజిత్‌రెడ్డి, వివిధ ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



కమిటీ హాల్‌కు శంకుస్థాపన చేస్తున్న మంత్రి ఎర్రబెల్లి, చీఫ్ విప్ వినయ్‌భాస్కర్

## సర్వమత శ్రేయస్సుకు సీఎం కేసీఆర్ కృషి

హనుమకొండ సిటీ, అక్టోబర్ 1 : రాష్ట్రంలో సర్వ మతాలకు ప్రాధాన్యతనిస్తూ వారి శ్రేయస్సుకై కృషి చేస్తున్న మహోన్నత వ్యక్తి సీఎం కేసీఆర్ అని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. హనుమకొండ 9వ డివిజన్‌లో ఆదివారం సాయంత్రం రూ.20 లక్షలతో కల్గిధర్ గురుద్వార సాయబ్ సిక్కు కమిటీ హాల్ నిర్మాణం కోసం చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ వచ్చిన తర్వాత, రాక ముందు రాష్ట్ర ఎలా ఉందో ఆలోచించుకోవాలన్నారు. పదేళ్లలోనే అద్భుతమైన ప్రగతిని సాధించామన్నారు. చీఫ్ విప్ వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ తెలంగాణలో ఒకవైపు సంక్షేమం, మరోవైపు అభివృద్ధితో పాటు మత సామరస్యం వెల్లివిరుస్తోందన్నారు. వరంగల్ నగరంలో హిందూ, ముస్లిం, సిక్కు అన్ని మతాలకు ప్రాధాన్యతనిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మైనార్టీ కమిషన్ సభ్యుడు దర్శన్ సింగ్, కాకతీయ కాలనీ పెద్దలు బోయినపల్లి మురళీధర్‌రావు, కార్పొరేటర్ చీకటి ఆనంద్ శారద, మాజీ కార్పొరేటర్లు విద్యాసాగర్, సిరాజుద్దీన్, గురుద్వార అధ్యక్షుడు హరి సింగ్ పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్‌తోనే తెలంగాణ అభివృద్ధి

- ప్రజలను మభ్యపెడుతున్న కాంగ్రెస్
- కర్ణాటకలో అధికారంలోకి వచ్చాక ఎన్నికల హామీలు గాలికి..
- పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి
- నీరుకుళ్లలో పల్లె దవాఖాన ప్రారంభం
- పోలారం, చౌళ్లపల్లి టు ఒగ్గినిపల్లి వరకు రోడ్డు పనులకు శంకుస్థాపన




ఆత్మకూరు : రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

ఆత్మకూరు, అక్టోబర్ 1 : సీఎం కేసీఆర్‌తోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందిందని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. ఆత్మకూరు మండలం నీరుకుళ్ల గ్రామంలో నూతనంగా నిర్మించిన పల్లె దవాఖానాను ఆదివారం ఎమ్మెల్యే ప్రారంభించారు. అలాగే, చౌళ్లపల్లి నుంచి ఒగ్గోనిపల్లి వరకు రూ.2.50కోట్లతో రోడ్డు పనులు, చౌళ్లపల్లి నుంచి ఒగ్గోనిపల్లి గ్రామం వరకు రూ.1.50కోట్లతో బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ బలరాం అధ్యక్షత నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రంలో ఇచ్చిన హామీలు అమలు చేయని కాంగ్రెస్ నేతలు అవే హామీలను తెలంగాణలో ప్రచారం చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. రైతులకు రుణమాఫీ చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం సీఎం కేసీఆర్ పాలనలో అభివృద్ధి, సంక్షేమంలో దూసుకుపోతోందన్నారు. దేశానికి రోల్ మోడల్‌గా నిలుస్తుంటే ఓర్వలేని విపక్ష నాయకులు పగటి వేషగాళ్లలాగా గ్రామాల్లోకి వచ్చి అసత్య ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. రూ.16లక్షలతో నూతనంగా పల్లె దవాఖానను ప్రారంభించుకున్నట్లు తెలిపారు. సమావేశంలో ఎంపీపీ మార్క సుమలత, జడ్పీటీసీ కక్కెర్ల రాధికారాజు, రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ ఎనకతళ్ల రవీందర్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు లేతాకుల సంజీవరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి బొల్లోజు కుమారస్వామి, మార్కెట్ మాజీ చైర్మన్ కాంతాల కేశవరెడ్డి, వైస్ ఎంపీపీ రేవూరి సుధాకర్‌రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ అంబాటి రాజస్వామి, ఎంపీటీసీ అర్షం వరుణ్‌గాంధీ, సర్పంచ్‌లు కొరే లలితారమేశ్, కంచె రవికుమార్, ఎంపీటీసీ బొమ్మగాని భాగ్యరవి, బీఆర్‌ఎస్ నాయకులు వేముల నవీన్, వంగాల భగవాన్‌రెడ్డి, అర్షం మధుకర్, మానగాని సాంబమూర్తి, కాకాని శ్రీధర్, కరివేద మహేందర్‌రెడ్డి, రవియాదవ్, మోరే మహేందర్, గుర్రం వేణు, పింగిళి కర్ణాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

**చంద్రయ్యపల్లిలో పేదలకు ఇండ్ల పట్టాల పంపిణీ**

గీసుగొండ : మండలంలోని చంద్రయ్యపల్లి గ్రామంలో ఇంటి స్థలాలు లేని 50 కుటుంబాలకు ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఇండ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడుతూ మహారాష్ట్రలో సాధ్యం కాని హామీలు ఇచ్చి అధికారంలో వచ్చిన కాంగ్రెస్ వాటిని అమలు చేయడం లేదని అక్కడి ప్రజలు మొత్తుకుంటున్నరన్నారు. కాంగ్రెస్ నాయకులకు దమ్ము ఉంటే మీ ప్రభుత్వం అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో దివ్యాంగులకు రూ.4 వేలు, వృద్ధులకు రూ .2 వేల పింఛన్, రైతు బంధు, కల్యాణ లక్ష్మి, రైతు బీమా, 24 గంటల కరెంటు ఇవ్వాలన్నారు. సీఎం కేసీఆర్‌ను యావత్ దేశ ప్రజలు కోరుకుంటున్నారన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం తెలంగాణకు ఏం చేసిందో చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్‌ఎస్ గెలుపు కోసం కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని కోరారు. పార్టీ కోసం పనిచేస్తున్న ప్రతి పేదవాడికి పార్టీ అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో వాసుచంద్ర, గీసుగొండ వైస్ ఎంపీపీ రడం శ్రావ్యభరత్, సర్పంచ్ ఆకుల స్రవంతి, జడ్పీటీసీ పోలీసు ధర్మారావు, తహసీల్దార్ రియాజుద్దీన్, రైతుబంధు సమితి కోఆర్డినేటర్ లింగారెడ్డి, సర్పంచులు జైపాల్‌రెడ్డి. బోడకుంట్ల ప్రకాశ్, గాజర్ల గోపి, పార్టీ మండల అధ్యక్షుడు వీరగోని రాజ్‌కుమార్, కార్యదర్శి వేణుగోపాల్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ రడం శ్రీధర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోలి రాజయ్య, నాయకులు శ్రీనివాస్, మంత రాజయ్య, డోలి చిన్ని, కార్యకర్తలు పాల్గొన్నారు.



గీసుగొండ : చంద్రయ్యపల్లిలో ఇండ్ల పట్టాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
సబ్ ఎడిటర్లు కావలెను
ప్రముఖ దినపత్రిక నమస్తే తెలంగాణ
వరంగల్ యూనిట్
కార్యాలయంలో పని చేయడానికి
సీనియర్ సబ్ ఎడిటర్లు/సబ్ ఎడిటర్లు
కావలెను.
తెలుగు భాష, క్వార్క్ ఎక్స్‌ప్రెస్ మీద పట్టు,
ప్రధాన పత్రికల్లో సబ్ ఎడిటర్‌గా పని చేసిన అనుభవం ఉండాలి.
ఆసక్తి గల అభ్యర్థులు పూర్తి వివరాలతో కూడిన బయోడేటాను
hr@tppl.news మెయిల్ ఐడీకి
ఈ నెల 5 లోగా పంపగలరు.
వివరాలకు 040-23291159